విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 114 | శనివారం 22. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


# ఒకప్పుడు ఎగుమతి. ఇప్పుడు దిగుమతి!

● రూటు మార్చిన గంజాయి మాఫియా ● సరిహద్దు పల్లెల నుంచి జిల్లాల్లోకి మత్తు సరుకు

**ఉమ్మడి నిజామాబాద్ ఆగస్టు 21,**

**తుమ్మల నీరడి రమేష్ (తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో, ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో పోలీస్ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ గంజాయి రవాణాపై, వినియోగంపై ఉక్కు పాదం మోపారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, పక్కా సమాచార వ్యవస్థను పటిష్టం చేశారు. దీంతో స్థానికంగా సాగు తగ్గి, మార్కెట్ డిమాండ్ మేరకు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా గంజాయి దిగుమతులు చేసుకుంటున్నారు కేటుగాళ్లు. గతంలో అత్యధికంగా గంజాయిని పండించి, సప్లై చేసిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లా లోని అక్రమ గంజాయి రవాణా దారులు, వినియోగదారుల పై స్పెషల్ ఫోకస్ పెట్టి, పోలీస్ శాఖ అధికారులు విద్యార్థులు, యువత గంజాయి మహమ్మారికి అలవాటు పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటూ, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలలో విస్తృతంగా గంజాయి వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. సమాచార వ్యవస్థను సైతం పటిష్టపరిచారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తూ, నిరంతరం వాహనాల తనిఖీలు చేస్తూ, అనుమానితులను అదుపులోకి తీసుకుంటూ, అక్రమ గంజాయి రవాణా కట్టడికి సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి, అక్రమ గంజాయి రవాణాను అడ్డుకోవడంలో చాలా మట్టుకు సక్సెస్ అయ్యారు పోలీసు శాఖ ఎక్సైజ్ శాఖ అధికారులు. తామేం తక్కువ తినలేదన్నట్టు గంజాయి అక్రమ రవాణా దారులు సైతం కొత్త పుంతలు తొక్కుతూ, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ సరిహద్దు జిల్లాల్లోని, పల్లె వాసులకు కొంత మొత్తంలో నగదు అందించి, ఆ గ్రామాల వ్యవసాయ భూముల్లో కొంతమేర గంజాయిని పండిస్తూన్న, మార్కెట్కు సరిపడా గంజాయి దొరకకపోవడంతో, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా గంజాయి దిగుమతి చేసుకుంటున్నారని విశ్వాసనీయ సమాచారం. అల్ప్రాజోలం వ్యాపారులకు వత్తాసు పలికే ఎక్సైజ్ శాఖలోని, ఒకరిద్దరు అధికారులను మచ్చిగా చేసుకొని, గంజాయి వ్యాపారం కొనసాగించే అక్రమార్కులు ఎక్సైజ్ శాఖలోని వారి ద్వారా రూట్ మ్యాప్ ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, జిల్లా సరిహద్దుల్ని దాటి నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల్లోకి అక్రమార్కులు గంజాయిని దిగుమతి చేస్తూన్నరు. అనే అపవాదు సైతం ప్రజల నుంచి వినిపిస్తున్నది. తా చెడ్డ కోతి వనమంతా చేరిపినట్లు ఆ ఒక్కరిద్దరు అధికారుల కారణంగా, వ్యవస్థలోని నిజాయితీ గల అధికారులు సైతం ఇబ్బందులకు గురవుతున్నట్లు విశ్వాసనియంగా తెలుస్తుంది. పవిత్రమైన భజన కేంద్రాలను అక్రమార్కులు గంజాయి అమ్మకాలకు స్థావరంగా మార్చేసి, తులసి వనంలో గంజాయి మొక్క వలె వారి కార్యకలాపాలను కొనసాగిస్తుండడం గమనర్హం. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడు అన్నచందంగా మారింది ఎక్సైజ్ శాఖలోని ఆ ఒక్కరిద్దరి తీరు. ఒకవైపు నిజామాబాద్ మరోవైపు కామారెడ్డి జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులు, పదే పదే పలు విధమైన సాంకేతిక నైపుణ్యాన్ని అధికారులను వినియోగించుకోవాలని తెలియజేస్తూ, ప్రతినెల క్రైమ్ మీటింగ్లు నిర్వహిస్తూ, కొన్ని సందర్భాల్లో నెలలో రెండు మూడు సార్లు క్రైమ్ మీటింగ్లు నిర్వహిస్తూ, గంజాయి అక్రమ రవాణా పై మరియు వినియోగంపై ఉక్కు పాదం మోపుతున్నప్పటికీ, ఇంటి దొంగల తీరు ఇబ్బందిగా మారిందనే చెప్తున్నారు ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ప్రజలు. ఒకప్పుడు చెక్పోస్ట్ డ్యూటీ అంటే పనిష్మెంట్ విధులుగా భావించేవారు. కానీ ఇప్పటి రోజుల్లో అది వారి పాలిట వరంగా మారి నిత్య కల్యాణం పచ్చ తోరణం అన్న చందంగా జేబులు నింపుకొనే పరిస్థితి వచ్చిందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గత కొద్ది నెలల క్రితం నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి ఏసీబీ వలలోకి వెళ్ళగా, అతగాడి డైరీలో కొంత సమాచారం అధికారులకు దొరికింది అనే చెప్పవచ్చు. జిల్లాస్థాయి అధికారులే అవినీతి నిరోధక శాఖ అధికారులకు టార్గెట్ అవుతున్నారంటే, ఆ శాఖలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కొద్ది నెలల క్రితం నిజామాబాద్ జిల్లా బోర్గం ప్రాంతంలో, నిజాయితీ గల ఎక్సైజ్ శాఖ లోని మహిళ పోలీస్ కానిస్టేబుల్, గుర్తుతెలియని కారులో, గంజాయి అక్రమ రవాణా సమాచారంతో, కారుకు ఎదురెళ్లి ఆపడానికి ప్రయత్నించి, గంజాయి అక్రమ రవాణా చేసే వారి, దుర్మార్గానికి బలి అయినాది. ఆ ఆడబిడ్డకు తన విధుల పట్ల ఉన్నా నిజాయితీ, ఆ పై స్థాయి అధికారుల్లో కనిపించకపోవడం విడ్డూరం.

ఏది ఏమైనా ఉన్నతాధికారులు అల్పజూలం, అక్రమ గంజాయి రవాణా, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతున్న తరుణంలో, ప్రతి ఒక్క ఉద్యోగి తమ బాధ్యతగా, నిజాయితీగా విధులు నిర్వహించాల్సి ఉందని నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల ప్రజలు పేర్కొంటున్నారు. ఒకప్పుడు అక్రమంగా గంజాయి ఎగుమతి చేసిన నిజాంబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల స్మగ్లర్లు, నేడు దిగుమతి చేసుకునే స్థితికి వచ్చారెంటే, కచ్చితంగా అది పోలీసు శాఖ అధికారుల యొక్క నిబద్ధత అంకిత భావం అనే చెప్పాలి. కానీ పంటకు పట్టిన చీడ లాంటి ఆ ఒక్కరిద్దరిని పోలీసు శాఖ, ఆబ్కారి శాఖ అధికారులు గుర్తిస్తే, నూటికి 99% గంజాయి అక్రమ రవాణా తో పాటు అల్ప్రాజోలం, డ్రగ్స్ మాఫియా ఆట కట్టించినట్లే అవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి కొంత సమాచారంతో రేపటి సంచికలో మళ్ళీ కలుద్దాం!

## రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు

- ప్రస్తుతం లండన్ పర్యటన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 23న లండన్ నుంచి అమెరికా వెళ్లాల్సి ఉంది.
- సీఎం యూకే, యూఎస్ పర్యటనకు చాలా రోజుల క్రితమే కేంద్రానికి లేఖ
- యూకే పర్యటనకు మాత్రమే విదేశాంగశాఖ అనుమతించింది.
- దిగ్భ్రాంతికి గురిచేసింది: సీఎం రేవంత్‌రెడ్డి
- తన పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించారణ
- రాజకీయ కోణంలో పర్యటనను అడ్డుకోవడం దిగ్భ్రాంతి
- " కేంద్ర నూతన విద్యా విధానాన్ని అమలు చేయటమే నా లక్ష్యం.
- తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలు తీసుకురావడమే నా లక్ష్యం.
- ప్రపంచస్థాయి సంస్థలను తీసుకురావటమే పర్యటన ఏకైక ఉద్దేశం.
- నా విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు దోహదపడుతుందని భావించా.
- దేశ నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని నమ్ముతాను"
- లండన్ పర్యటనలో సీఎం..
- రెండ్రోజుల క్రితం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశానికి వెళ్లిన ముఖ్యమంత్రి .
- ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్ సందర్శన
- 22న కేంబ్రిడ్జ్ బృందంతో సమావేశం కానున్నారు.
- ఆగస్టు 23న సీఎం లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు..




## కేబినెట్, పార్టీ నుంచి సురేఖను తొలగించాల్సిందే..

- మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లో దుమారం
- సుస్మిత ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మండిపాటు
- సీఎల్పీ వేదికగా దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మీడియా సమావేశం
- పార్టీకి నష్టం కలిగించే విధంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోవాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి
- "సుస్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ చెప్పటం సరికాదు.
- ఆమె వ్యాఖ్యలతో సంబంధం లేకపోతే సురేఖ ఖండించాలి.
- కొండా సురేఖ గతంలోనూ నోరు జారి పార్టీకి ఇబ్బంది తెచ్చిపెట్టారు.
- కొండా కుటుంబం భాష ఎప్పుడూ పార్టీకి తలనొప్పిగానే ఉంది.
- మీ వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది.
- ఇలా మాట్లాడే వారిపై ఏఐసీసీ చర్యలు తీసుకోవాలి.

## అలనాటి నటి షావుకారు జానకి కన్నుమూత



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అలనాటి ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి (95) కన్నుమూశారు. గత కొంతకాలంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు చెన్నై లోని కావేరి ఆస్పత్రిలో చేర్పించారు. ఇవాళ మధ్యాహ్నం ఆమె ఆరోగ్యం మరింత విషమించడంతో ఐసీయూలో చికిత్స అందజేస్తుండగా షావుకారు జానకి తదిశ్వాస విడిచారు.

## హైదరాబాద్‌లో ఎకరం రూ.264 కోట్లు

- టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో ఐటీ కారిడార్ రాయదుర్గంలో ఒక ఎకరం భూమి ఏకంగా రూ. 264 కోట్లకు అమ్మకం
- భారత రియల్ ఎస్టేట్ చరిత్రలోనే రికార్డు నమోదు
- కొన్నేళ్లుగా ప్రభుత్వ వేలాల్లో భూముల ధరలు నిరంతరం పెరుగుదల
- వేలాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీ ఎత్తున ఆదాయం సమకూరుతోంది.





## నేటి నుంచి 28 వరకు వర్షాలు!

. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో ఇవాల్టి నుంచి ఈ నెల 28వ తేదీ వరకు వర్షాలు పడవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ తరుణంలోనే ఇవాళ ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మంచిర్యాల, ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, భద్రాద్రి, ములుగు, నిర్మల్, భూపాలపల్లి, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అటు ఏపీలోనూ ఇవాళ వర్షాలు ఉన్నాయి. పోలవరం, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు ఇవాళ కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా.. సీఎం వచ్చాక మాట్లాడతా

- కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పా
- దేవాదాయశాఖ మంత్ర కొండా సురేఖ
- ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు.



హైదరాబాద్ తెలంగాణ వాణి)
కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. "నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను"అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశం..

## ధాన్యం బకాయిలపై కొరడా!



- 20 మంది రైస్ మిల్లర్ల జాబితా ఈడీకి
- ఆస్తులు.. బ్యాంకు లావాదేవీలపై దర్యాప్తునకు నివేదిక
- హవాలా మార్గంలో నిధుల మళ్లింపుపైనా అనుమానాలు
- తొమ్మిది మంది మిల్లర్లపై పీడీ చట్టానికి రంగం సిద్ధం
- బకాయిల వసూలుకు సివిల్ సప్లయ్స్ శాఖ కఠిన చర్యలు

3

## జీవో 150తో నీట్ విద్యార్థులకు అన్యాయం



రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తెచ్చిన జీవో 150తో నీట్ అభ్యర్థులు, వారి తల్లితండ్రులు ఆందోళనలో ఉన్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. నీట్ అభ్యర్థుల పేరెంట్స్ శుక్రవారం కవితను కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. వారంతా ఇప్పటికే ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని.. కేవలం నాలుగేళ్లు ఇక్కడ చదివితే చాలు స్థానికులుగా పరిగణించేలా జీవో తేవడం తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేయటమేనని అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నదే తెలంగాణ భవిష్యత్ తరాలకు న్యాయం కోసమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 150 కారణంగా మెడిసిన్‌లో 1600 సీట్లు బయటవాళ్లకు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ బిడ్డల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్‌లలో వేరే వాళ్లకు సీట్లు ఇవ్వటం సరికాదని.. ఈ జీవోను వెంటనే రద్దు చేయటం సాధ్యం కాకపోతే అనుబంధంగా జీవోను సవరించాలన్నారు.

# వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ




**వేములవాడ రూరల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వేములవాడ రూరల్ ఎస్సైగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. రౌడీషీటర్లు, అల్లరి మూకలపై నిఘా కొనసాగిస్తామని, గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించి, సమస్యలను చట్టపరంగా పరిష్కరిస్తామని తెలిపారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 21:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని జడ్జి జానకాంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా భూమి పూజా నిర్వహించారు . లబ్ధిదారులు జోడు భారతి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శి సూచించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గ్రామ సర్పంచ్ వర్షిని పరమేశ్వర్ అన్నారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరల పంపిణీ



**వేములవాడ, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ కాలంలోనే ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు--సరళ, నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతూ పేదలు, మహిళలకు అండగా నిలవడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఎద్దండి సరళ, దూలం లలిత, పిల్లి రోహిణి, గొంటి సమత, అడిగొప్పుల విద్యాశ్రీతో పాటు ట్రస్ట్ ముఖ్య కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, వాసాల హరిప్రసాద్, గొంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా డా. గడల శ్రీనివాసరావు నియామకం

**పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గడల**



**కొత్తగూడెం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ హెల్త్ డైరెక్టర్, పార్టీ రాష్ట్ర నాయకులు డా. గడల శ్రీనివాసరావు నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ మేరకు ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డా. గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, ప్రజా సమస్యలపై పార్టీ వైఖరిని ప్రజల్లోకి స్పష్టంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను పార్టీ వేదికగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు--పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తానని తెలిపారు. "బాధ్యత మారవచ్చు.. కానీ నా లక్ష్యం ఒక్కటే. ప్రజలే ప్రథమం, ప్రజాసేవే పరమావధి" అని గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. తనకు సహకరిస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ రాష్ట్ర నాయకత్వం, జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుడిని మేయర్ చేయడం కమ్యూనిస్టులకే సాధ్యం

**సమస్యల పరిష్కారానికి ఆటో కార్మికులు ఐక్యంగా పోరాడాలి : మేయర్ మూడ్ గణేష్**



**కొత్తగూడెం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి)**
విశాఖపట్నంలోని పబ్లిక్ లైబ్రరీ హాల్‌లో గురు, శుక్రవారాల్లో ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాలుగో రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఆహ్వాన సంఘం ఆహ్వానం మేరకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తాను గతంలో ఆటో కార్మికుడిగా పనిచేసినందున రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలు తనకు ప్రత్యక్షంగా తెలుసన్నారు. సాధారణ ఆటో కార్మికుడి స్థాయి నుంచి మేయర్‌గా ఎదిగే అవకాశం కమ్యూనిస్టు పార్టీల వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. శ్రమజీవులను ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందని అన్నారు. ఆటో, మోటార్ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు కోసం కార్మికులు చేస్తున్న ఉద్యమాలను పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని, ఏఐటీయూసీ చేస్తున్న పోరాటాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని మేయర్ మూడ్ గణేష్ హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ గల్లీలో అక్రమ బోరు యత్నం

- అడ్డుకున్న వ్యాపారికి బెదిరింపులు!
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు
- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యల హెచ్చరిక

**కొత్తగూడెం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం పెద్దబజార్‌లోని ప్రభుత్వ మున్సిపల్ గల్లీలో అనుమతులు లేకుండా బోరు వేయడానికి జరిగిన ప్రయత్నం వివాదానికి దారితీసింది. ప్రభుత్వ స్థలంలో బోరు వేయడాన్ని స్థానిక బియ్యం వ్యాపారి పల్లపోతు వాసు అడ్డుకోవడంతో ఇరువురి మధ్య వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.స్థానికుల కథనం ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ గల్లీలో ముక్క కనకేశ్వరరావు అనుమతులు లేకుండా బోరు వేసేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిని వాసు అడ్డుకోగా, కనకేశ్వరరావు బెదిరింపులకు పాల్పడినట్లు వాసు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదు అందుకున్న మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా బోర్లు వేయడం, గోడలు నిర్మించడం లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ గల్లీలు, స్థలాలను ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అధికారులు దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# సీఎం విదేశీ పర్యటనపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం: రాంచందర్ రావు

సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడం వెనుక ఎటువంటి రాజకీయ కోణం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి కాంగ్రెస్ చేస్తున్న అనవసర రాజకీయాలను మానుకోవాలని ఆయన సూచించారు. సీఎంతో పాటు వెళ్లే అధికారుల ప్రతినిధి బృందానికి పెట్టుబడులు, ఒప్పందాల కోసం సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇప్పటికే కేంద్రం అనుమతులు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగబద్ధంగా ముఖ్యమంత్రులు లేదా మంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో ఆ పర్యటన అధికారిక ఆవశ్యకత, ఆహ్వానించిన సంస్థల నేపథ్యం, హాజరయ్యే వ్యక్తుల స్థాయి, అంతర్జాతీయ ప్రోటోకాల్, డిప్లొమాటిక్ అంశాలు, భద్రతా ఏర్పాట్లు, ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలు తదితర కీలక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా



సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో 2012లో నాటి అస్సాం కాంగ్రెస్ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ అమెరికా, ఇజ్రాయెల్ పర్యటనలను, అలాగే జార్ఖండ్ నాటి బీజేపీ సీఎం అర్జున్ ముండా థాయిలాండ్ పర్యటనను కేంద్రం తిరస్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అంతేకాకుండా నాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అమెరికా వీసా రాకుండా కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు కుట్రపూరితంగా లేఖలు రాసిన చరిత్ర అని ఆయన గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి గతంలో విదేశాలకు వెళ్లినప్పుడు కేంద్రం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, తాజా పర్యటనకు సంబంధించిన నిబంధనలు, విధివిధానాల లోపాల ప్రకారమే నిర్ణయం జరిగిందని, దీనిని రాజకీయం చేయవద్దని హెచ్చరించారు.

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేట్, క్యాన్సర్ రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ విజయేందర్, ఎల్బీ నగర్ మేఘనా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రమోద్ లను ఎన్. రామచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ ద్వారా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కమిటీలను నిర్మించి విశేష సేవలందిస్తున్న డాక్టర్ విజయేందర్, తోటి వైద్యులందరి మద్దతును బీజేపీకి సమీకరిస్తూ పార్టీలో చేరడం ఎంతో శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.

# కొత్తగూడెం బస్టాండ్ స్టోర్‌లో గంజాయి కలకలం

- గంజాయి దొరికిన విషయాన్ని గోప్యంగా ఉంచిన ఆర్టీసీ అధికారులు
- టాస్క్ ఫోర్స్ తనిఖీల నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు



**కొత్తగూడెం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రత్యేక కథనం)**
కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ స్టోర్ పరిధిలో గంజాయి వ్యవహారం కలకలం రేపుతోంది. బస్సుల్లో ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను బస్సుల్లో దొరికిన సాధారణ వస్తువులను ఆర్టీసీ సంస్థ కనీసం ఒక నెల రోజుల పాటు డిపోలో భద్రపరుస్తుంది. ఈ లోపు ఎవరూ క్లెయిమ్ చేయకపోతే వాటిని బహిరంగ వేలం వేయాలి. కానీ ఆర్టీసీ సిబ్బంది మాత్రం బస్సుల్లో ప్రయాణికులు మర్చిపోయిన గంజాయిని గుర్తించిన కొంతమంది ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్‌లోని స్టోర్‌లో భద్రపరిచారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కాగా ఈ వ్యవహారంపై గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది 18 తేదిన తనిఖీలు చేయడంతో ఆర్టీసీ అధికారులు ఇరుకున పడ్డారు. ఈ వ్యవహారం తమ మెడకు చుట్టుకుంటుందనే భయాందోళనతో ఆర్టీసీ అధికారులు గంజాయి ఉన్నట్టు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి సదరు గంజాయిని పోలీసులకు అప్పగించినట్టు సమాచారం.

బస్సుల్లో ప్రయాణికులు వదిలివెళ్లిన అనుమానాస్పద ప్యాకెట్లను పోలీసులకు అప్పగించకుండా ఆర్టీసీ సిబ్బంది గొప్యంగా ఉంచారన్న ఆరోపణల నేపథ్యంలో విషయం బయటకు రావడంతో ఆర్టీసీ అధికారులు అప్రమత్తమై, టాస్క్‌ఫోర్స్ తనిఖీల నేపథ్యంలో సిబ్బందిపై ఒత్తిడికి గురై చివరకు గంజాయికి సంబంధించిన వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇంతకాలం ఈ ప్యాకెట్లు ఎక్కడ ఉన్నాయి? వాటిని ఎవరు గుర్తించారు? స్టోర్‌లోకి ఎలా చేరాయి? పోలీసులకు అప్పగించ్ డంలో ఎందుకు ఆలస్యం జరిగింది? అనే ప్రశ్నలు సమాధానం రావాల్సి ఉంది.

పేలుడు సామాగ్రి వంటి ప్రమాదకర వస్తువులు, గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల విషయంలో ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తు, బస్సుల్లో అనుమానాస్పద వస్తువులు లభిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి ఉండగా, వాటిని స్టోర్‌లో భద్రపరిచారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ మొత్తం అంశంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

ఆర్టీసీ సిబ్బందికి దొరికిన గంజాయి ఎంత, ప్రస్తుతం పోలీసులకు అప్పగించింది ఎంత అనే విషయంపై కూడ మరింత లోతైన దర్యాప్తు జరగాల్సి



ఉంది. ఈ ఘటనపై వివరణ ఇచ్చేందుకు అటు ఆర్టీసీ అధికారులు, ఇటు పోలీస్ అధికారులు అందుబాటులో లేరు...

## జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలి
## బుడిగపాక గోవర్ధన్

**నాంపల్లి:ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



శక్తి పేరిట పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు బుడిగపాక గోవర్ధన్ అన్నారు. పాలిటెక్నిక్ విద్యను 'శక్తి' ( స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ ) విభాగంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. పిపిపి మోడ్ లోకి తీసుకెళ్లడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రమాదం ఉందని. ఇదే జరిగితే పేద, మధ్య తరగతి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ కళాశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్ లో శ్రీ వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవం , కుంకుమార్చన కార్యక్రమం



**చౌటుప్పల్, ఆగస్టు 21(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం రోజున శ్రీ వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవం మరియు కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి చౌటుప్పల పురపాలక సంఘం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి వరలక్ష్మీదేవి వ్రత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడమే కాకుండా దోర్నాల సాయినాథ్ తేజస్విని దంపతులచే వరలక్ష్మీ వ్రత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు వాయినాలను సమర్పించగా, శ్రీ వరలక్ష్మీదేవి విగ్రహ దాత మరియు నైవేద్య సమర్పణ వడ్డేపల్లి శ్రీశైలం కవిత దంపతులచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వరలక్ష్మి వ్రత మహోత్సవ కార్యక్రమం శివభక్త మార్కండేయ స్వామి దేవస్థాన కమిటి అధ్యక్షులు బడుగు జయప్రకాష్ , ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహా, సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్ , కోశాధికారి బడుగు సుజాత నరసింహ, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్ధన్ , సమన్వయ కార్యదర్శి బాల్యం అనిల్ కుమార్, ధర్మకర్తల మండల సభ్యులు బడుగు లక్ష్మయ్య , బడుగు శ్రీరాములు ,గుర్రం వెంకటేశం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వరలక్ష్మి దేవి వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య ఘటనపై ఏబీఎస్ఎఫ్ నాయకుల మౌన నిరసన




**హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ (తెలంగాణ వాణి)**

నల్గొండ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య ఘటనను ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం వద్ద ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి నీ విద్యార్థులు దారుణంగా హత్య చేయడం చాలా బాధాకరం అని మంద అన్నారు ప్రైవేట్ టీచర్స్ కి రక్షణ కల్పించాలనీ గంజాయి మత్తులో మద్యపానం సేవించి గురువులపైన దాడులు చేయాలనే ఆలోచనలు విద్యార్థులకు వస్తున్నాయని స్కూల్స్‌కి సెల్ ఫోన్లు తీసుకుని విద్యార్థులు వస్తున్నారని అలాంటి వారిని అనుమతించవద్దని నరేష్ అన్నారు విద్య బుద్దులు నేర్పిస్తున్న గురువులను హత్యలు దాడులు చేసే వారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు తల్లిదండ్రుల తరువాత గురువులే మన దేవుళు అనే విషయాన్ని విద్యార్థులు మర్చిపోవద్దని మంద నరేశ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు గణేష్ సాయి పవన్ కళ్యాణ్ శ్రీకాంత్ రవి నవ్య పల్లవి శోభ తదితరులు పాల్గొన్నారు

## రూపారెడ్డి హత్యను ఖండిస్తూ టీఆర్ఎస్ఎంఏ, టీపీజేఎంఏ ఆధ్వర్యంలో భారీ నిరసన




**వనపర్తి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కె. రూపారెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ వనపర్తి జిల్లా టీఆర్ఎస్ఎంఏ, టీపీజేఎంఏ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి రాజీవ్ చౌక్‌లో భారీ నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రూపారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూపారెడ్డి హత్యపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులపై దాడులు పునరావృతం కాకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, మానవీయత పెంపొందించేలా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రాలు సమర్పించి, ఉపాధ్యాయులు, పాఠశాలలు, విద్యాసంస్థలకు తగిన భద్రత కల్పించాలని కోరారు.

## జగదాంబ సేవాలాల్ మందిరం పనులకు టెండర్ ఆమోదం

**గ్రామస్తులకు అప్రూవల్ కాపీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి**

**నిర్మల్--కుబీర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా కుబీర్ మండలం రంగశివుని తండా--2లోని శ్రీ జగదాంబ సేవాలాల్ మందిరం నిర్మాణ పనులకు టెండర్ ఆమోదం లభించింది. ఈ మేరకు మంజూరైన అప్రూవల్ కాపీని ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ జగదాంబ సేవాలాల్ మందిరం నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తానూర్ మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులకు కూడా టెండర్ ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ఆయా ఆలయాల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు లక్ష్మి, తండా--2 ఉపసర్పంచ్ విశ్వనాథ్, కదం దిగంబర్ పటేల్, మాజీ సర్పంచ్ రామ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా 24న భారీ ర్యాలీ

**బాన్సువాడ, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



: ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, డొనేషన్లు, యూనిఫాంలు, పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న కరీంనగర్‌లో నిర్వహించనున్న 'ఛలో కరీంనగర్' భారీ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్త పిలుపునిచ్చారు. ఉద్యమకారుల కుటుంబాలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 20 శాతం ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పలువురు ఫోరం నాయకులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్

**500కుపైగా సైబర్ నేరాలు.. రూ.3.5 కోట్ల మోసం**

**ఆదిలాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**




దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ బీహార్‌లో తలదాచుకున్న ఐదుగురు అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. నిందితులు దేశవ్యాప్తంగా సుమారు 500 సైబర్ నేరాలకు పాల్పడి, బాధితుల నుంచి దాదాపు రూ. 3.5 కోట్ల వరకు మోసపూరితంగా వసూలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. తెలంగాణలోనే నిందితులపై 90 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదైనట్లు పేర్కొన్నారు. నకిలీ ఫర్టిలైజర్ ఫ్రాంచైజీ వెబ్‌సైట్ రూపొందించి, దాని ద్వారా బాధితుల ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలను సేకరించేవారని తెలిపారు. అనంతరం సర్వీస్ ఫీజు, లైసెన్స్ ఫీజు, ట్రేడ్ ట్రాన్స్‌ఫర్ ఫీజు తదితర పేర్లతో విడతలవారీగా డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడినట్లు వివరించారు. అదేవిధంగా 'బజాజ్ లోన్' పేరుతో నకిలీ ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా రుణాల కోసం ప్రయత్నించే బాధితుల వ్యక్తిగత వివరాలు సేకరించి, వివిధ రకాల ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా చేతుల్లో వందలాది మంది బాధితులు మోసపోయినట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి శ్రావణ్, ఎస్సైలు పీర్ సింగ్, గౌతం, గోపికృష్ణ, సిబ్బంది త్రిశూల్, రాజేష్, పురుషోత్తం, రవీందర్, సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

**-- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

**ఆదిలాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలోని పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు భూసేకరణ ప్రక్రియ కీలకమని తెలిపారు. పెండింగ్ భూసేకరణకు అవసరమైన నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, భూసేకరణ కోసం రూ. 2,800 కోట్లను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

కొత్త ఆయకట్టు సృష్టించడమే లక్ష్యంగా భూసేకరణ, పునరావాస ప్రక్రియలను సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి, నిర్వాసితులకు పునరావాస చర్యలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.

## జిల్లా అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం కీలకం

**- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**




వెనుకబడిన వర్గాలు, వ్యవసాయం, మహిళా సంఘాలు, సూక్ష్మ పరిశ్రమలకు రుణాల మంజూరులో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బ్యాంకర్లను ఆదేశించారు. ఐడీఓసీలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2026--27లో ప్రాధాన్యతా రంగాల రుణ లక్ష్యం రూ. 2,599.49 కోట్లు కాగా, జూన్ నాటికి రూ. 451.73 కోట్లు సాధించినట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ, పీఎం ఈజీపీ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి అర్హులకు రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో ఎల్‌డీఎం నాగరాజు, బ్యాంకు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శ్యామ్‌రావు ఇంట ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**తెల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

శ్రావణ శుక్రవారం సందర్భంగా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు ఉస్మాన్‌నగర్‌లోని తన నివాసంలో ధర్మపత్ని, కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్థానికులకు తీర్థప్రసాదాలు, ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెల్లాపూర్‌కు చెందిన పలువురు ప్రముఖులు, డివిజన్ ప్రజలు పాల్గొని శ్యామ్‌రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి డీపీఆర్వోగా బి. తిరుమల బాధ్యతలు స్వీకరణ

**పెద్దపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**



పెద్దపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిణి (డీపీఆర్వో)గా బి. తిరుమలను నియమిస్తూ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి. తిరుమల జిల్లా పాలనాధికారి హర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరేలా మీడియా సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు సూచించారు.



## ఖర్గేకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు

**వనపర్తి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

కాంగ్రెస్ పార్టీపై, పార్టీ ఎమ్మెల్యేల బీఫారాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిపై ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో ఖర్గేను కలిసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదుపై స్పందించిన ఖర్గే పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



**హసన్‌పర్తి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా హసన్‌పర్తిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు రాజేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామావళి, చారుమతి కథా పారాయణం, మంగళహారతి నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాయిన తాంబూలాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ 21 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శేషవేణి, చకిలం సులోచన, సంద్రు నిరోషా, గంట విజయ, తోట వసంత, తోట సప్న, సంద్రు వర్ష, గౌరిశెట్టి కవిత, గుండమీది విజయ, తోట సక్కుబాయి, కొల్లేటి సబిత, కోడెల రజిత, తోట సంపూర్ణ, గంట జయలక్ష్మి, బొల్లం ధనలక్ష్మి, పాపిశెట్టి విశ్వశ్రీ, తోట సాంబలక్ష్మి, నాము స్వరూప, కందుకూరి సంజన, తోట సాయిరక్షిత పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే పోచారం

### ప్రత్యేక బస్సు సర్వీస్ ప్రారంభం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

బీర్కూర్ మండలంలోని పలు గ్రామాల నుంచి నా=చీఖ డిగ్రీ కళాశాలకు వెళ్లే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించారు. శుక్రవారం బాన్సువాడ బస్టాండ్‌లో బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే, విద్యార్థులతో కలిసి కళాశాల వరకు ప్రయాణించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సును నడిపించాలని డిపో మేనేజర్ రవికుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మణపల్లి, జంగమాయిపల్లిలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఎల్లారెడ్డి మండలంలోని బ్రహ్మణపల్లి, జంగమాయిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒక్కో గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న స్వయం సహాయక సంఘాల భవనాల పనులను ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు అత్యవసర వైద్య సహాయం కోసం పెద్దఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**వనపర్తి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. జిల్లా యువమోర్చా అధ్యక్షుడు అరవింద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండపల్లిలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయానికి అడుగులు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూల స్పందన
- జొన్నలరాసి గుట్ట వద్ద ఐదెకరాల స్థల పరిశీలన



**ఎండపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
ఎండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవడంతో రైతులు, వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు చిన్న పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి ఎండపల్లిని మోడల్ మండలంగా అభివృద్ధి చేయడంతో పాటు, ప్రభుత్వ కార్యాలయాల సముదాయానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీ నేపథ్యంలో జొన్నలరాసి గుట్ట సమీపంలోని సుమారు ఐదెకరాల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పరిశీలించారు. అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటైతే ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## 22ఏ నిషేధిత భూముల సమస్యను ప్రభుత్వమే పరిష్కరిస్తుంది

### -- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, ఆగస్టు 21 (తెలంగాణ వాణి విలేకరి):**
యాదాద్రి భువనగిరి జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేరిన అర్హులైన భూముల సమస్యను ప్రభుత్వం పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ సమస్యను నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో ప్రస్తావించానని, సంబంధిత మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మంత్రులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం, గతంలో జరిగిన తప్పిదాల కారణంగా జిల్లాలోని అనేక భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని పేర్కొన్నారు. సుమారు 39 వేల కుటుంబాలకు సంబంధించిన భూములు ఈ సమస్యలో చిక్కుకున్నాయని తెలిపారు. అర్హులైన భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి భూ యజమానులకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని బీర్ల ఐలయ్య వెల్లడించారు. పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బలహీన వర్గాల భూములకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## రేషన్ దుకానాలలో స్మార్ట్ కార్డుల పంపిణీ



**మల్లాపూర్:ఆగస్టు21(తెలంగాణ వాణి)**
మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ తేలు నరేష్ మాట్లాడుతూ లబ్ధిదారులు మీ యొక్క పాత రేషన్ కార్డును తీసుకువచ్చి స్మార్ట్ రేషన్ కార్డును తీసుకు వెళ్లాలన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో సర్పంచ్ తేలు నరేష్ తో పాటు ఉపసర్పంచ్ వంగ పోతయ్య, జిపిఓ నవత,పంచాయతీ కార్యదర్శి మురళి రేషన్ డీలర్ గోడిసెల అంజన్న లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

### -- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**తిమ్మాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో ఎల్ఎండీ కాలనీలోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించే ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీవాసులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

## జోగన్‌పల్లిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### -- పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఏలేటి మహిపాల్‌రెడ్డి



**కోరుట్ల రూరల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం జోగన్‌పల్లి గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్‌రావు ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్పుల అంబేద్కర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వినాయక గార్డెన్లో ఘనంగా మహేష్ వివాహ వేడుక.. హాజరైన పింగిలి రమేష్



**జమ్మికుంట , ఆగస్ట్ 21( తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్లో కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారపు మహేష్ లాస్య, వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన పింగిలి రమేష్, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన చర్చి నిర్మాణానికి విరాళం అందజేత



**రాయికోడ్ :ఆగష్టు 21(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇందూర్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న చర్చి కి జమ్గి(కె ) గ్రామ యువ నాయకులు శ్రీకాంత్ తన వంతుగా 30వేయిలు విరాళంగా గ్రామ పెద్దల సమక్షంలో అందించారు. వారు మాట్లాడుతూ చర్చి నిర్మాణంలో తను భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. విరాళం అందించిన శ్రీకాంత్ కు గ్రామ క్రైస్తవ సంఘస్తులు, పెద్దలు, యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చర్చి నిర్మాణానికి దాతలు ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగులయ్య,యువనాయకులు సురేష్, రవీందర్, నాగేష్,ప్రసాద్,దేవదాస్,యాదగిరి పెద్దలు బేతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలే నరేంద్ర 80వ జయంతి



**హుజురాబాద్: ఆగస్ట్ 21, (తెలంగాణ వాణి)**
హుజురాబాద్ పట్టణంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో హుజురాబాద్ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఘనంగా ఆలయ నరేంద్ర 80వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి ఆలే నరేంద్ర తన జీవితమంతా పేద ప్రజలకు అండగా నిలబడి బడుగు బలహీన వర్గాల పక్షాన పని చేశారని తెలంగాణ సాధన సమితి నెలకొల్పి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర పద్మ శాలి సంఘం కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, వేముల యాదగిరి, సబ్బని రాజేందర్, మంచి కట్ల కమలాకర్, చేనేత జిల్లా సెల్ అధ్యక్షులు బండారి సదానందం, చేనేత సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామచంద్రము, మంద బిక్షపతి, ముషం వెంకటేశ్వర్లు, పాత్రికేయులు తాటిపాముల దేవేందర్, పోతరాజు సంపత్, సంగెం శ్రీనివాస్ ( చిక్స్) సంగెం శ్రీనివాస్ (మెడికల్), కుడికాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి



**కొముురవెల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గౌడ జన హక్కుల పోరాట సమితి 'మోకుదెబ్బ' రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఈ నెల 23న వరంగల్‌లో నిర్వహించనున్నట్లు సమితి నాయకులు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్‌లోని వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం జరగనుంది. సమావేశంలో సంఘ నిర్మాణం, గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, రాష్ట్ర నాయకులు, జిల్లా ఇన్‌చార్జీల నియామకం, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.



## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**డిండి ఆగస్టు 21( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని గోనకొల్లు గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఎవరు మరణించిన లింగ వర్ణ కుల మతం భేదం లేకుండా ఆ గ్రామంలో మరణించిన కుటుంబానికి 10000/- పదివేల ఆర్థిక సహాయం అందజేస్తారు. అందులో భాగంగా ముడి పౌల్ రాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అందచేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో లోకసాని జయపాల్ రెడ్డి ఆర్కపల్లి శివ రాగం బ్రెజినిమ్ కాంపల్లి పీటర్సన్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆపదలో ఉద్యోగికి 108 జిల్లా యూనియన్ అండ

### -- ప్రమాదంలో గాయపడిన మదన్ మోహన్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం



**పెద్దపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
ఓదెల మండలానికి చెందిన 108 ఉద్యోగి వై. మదన్ మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు ఫ్రాక్చర్ కావడంతో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా 108 ఉద్యోగుల యూనియన్ నాయకులు, సభ్యులు ఆయనను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న తోటి ఉద్యోగులకు అండగా నిలవడం తమ బాధ్యత అన్నారు. అత్యవసర సమయాల్లో ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు యూనియన్ ఫండ్‌ను పటిష్టం చేయాలని, ప్రతి సభ్యుడు క్రమం తప్పకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దాసర సంపత్, ప్రధాన కార్యదర్శి పడిందం కుమార్, కార్యవర్గ సభ్యుడు రఘుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో విద్యార్థుల్లో సత్ప్రవర్తన పెంపొందుతుంది

### -- విజ్‌డమ్ విద్యాసంస్థల అధినేత ముత్యంపు రాజురెడ్డి



**రాయికల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
రాయికల్‌లోని విజ్‌డమ్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్రతో పాటు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని విజ్‌డమ్ విద్యాసంస్థల అధినేత ముత్యంపు రాజురెడ్డి, ఎద్దండి నివేదిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజురెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, దేశభక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మొబైల్ వ్యసనం, తల్లిదండ్రుల అతిగారాబం వంటి వాటి నుంచి విద్యార్థులను దూరంగా ఉంచి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి కలశానికి అక్షింతలు సమర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, మరింగంటి కళ్యాణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారంలో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ

**కోరుట్ల రూరల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
మండలంలోని ధర్మారం గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొడ రంజిత్‌రెడ్డి అర్హులైన గ్రామస్థులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నూతన రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాపురెడ్డి, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్, జీపీఓ రాణి, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా మాధవరెడ్డి



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి విలేకరి)**
: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా. మాధవరెడ్డి నియమితులయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, అధినేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్ర ప్రజల సమస్యలను పార్టీ వేదికగా బలంగా వినిపిస్తానని మాధవరెడ్డి పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం, జనసైనికుల సహకారంతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు.



**పెద్దపల్లి :ఆగస్టు, 21 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఖాళీలు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీసి , బైపీసీ గ్రూపుల్లో ఎస్ సి,ఎస్ టి కేటగిరీలకు సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు తమ అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లను అర్హత నిబంధనల మేరకు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు 9493188495 సంప్రదించాల్సిన నెంబర్.

## అనారోగ్యంతో మృతి చెందిన యువతికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాళి



**జమ్మికుంట , ఆగస్ట్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణానికి చెందిన గూడ జగదీశ్వర శర్మ (జగ్గయ్య) కుమార్తె అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట పట్టణంలోని రాము హాస్పిటల్‌కు చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కల్లూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కోరుట్ల రూరల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
మండలంలోని కల్లూరు గ్రామంలో సర్పంచ్ చిట్నేని లత-- రమేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన గ్రామస్థులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగా స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీరాముల సరిత, జీపీఓ సుధాకర్, వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేని శైలజ, సంకే స్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**పోచంపల్లి, ఆగస్టు 21 (తెలంగాణ వాణి విలేకరి):**
స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి ఉత్తీర్ణులైన 18--25 ఏళ్ల అభ్యర్థులకు మూడు నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి కల్పించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జమ్మికుంటలో ఘనంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను జమ్మికుంటలో బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పందన అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ అధ్యక్షుడు కొమ్ము నరేష్, జవ్వాజి అనిల్, నల్లగాష హరీష్ యాదవ్, నరేంగుల శివ యాదవ్, చింతల కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



**పటాన్‌చెరు, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రుద్రారం, పాశం మైలారం, చిట్కుల్ వార్డుల్లో రూ.2.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గురు రవిదాస్ మహారాజ్ జయంతి సందర్భంగా కలశ్ వందన్ అభియాన్



**జమ్మికుంట, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ బాగడి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేష్ ఠాకూర్ తదితరులు గురు రవిదాస్ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా విలువలను ఆయన బోధనలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గురు రవిదాస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీన్‌దయాళ్ స్పర్శ్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**పటాన్‌చెరు, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**



సంగారెడ్డి జిల్లాలో 2026--27 విద్యా సంవత్సరానికి 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం దీన్‌దయాళ్ స్పర్శ్ పథకం కింద స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ డి. శ్రీహరి తెలిపారు. ఫిలాటలీ, స్టాంపుల సేకరణపై ఆసక్తిని ప్రోత్సహించేందుకు ఈ పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.6,000 స్కాలర్‌షిప్ అందజేస్తారని తెలిపారు. అర్హులు సెప్టెంబర్ 15లోగా నిర్ణీత ఫార్మాట్‌లో దరఖాస్తులను సంగారెడ్డి డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాలకు ఇండియా పోస్ట్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## శిశు మందిర్ లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**పెద్ద శంకరం పేట, ఆగస్టు 21, (తెలంగాణ వాణి):**
వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం అధిక సంఖ్యలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పూజారి రాయల కృష్ణ శర్మ వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో సామూహికంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. ప్రత్యేకంగా అమ్మ వారిని అలంకరించి మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి మంగళ హారతులతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ,. ఆచార్యులు జైహింద్ రెడ్డి. శ్రీనివాస్, ప్రబంధ కారిని సభ్యులు శ్రవణ్ కుమార్, గాండ్ల సంగమేశ్వర్, రవి వర్మ, సంతోష్ కుమార్, మాతాజీలు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**జగిత్యాల: ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ క్యాంప్‌లో నూతనంగా మంజూరైన పలు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సి.సి.ఎల్. ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎం .డి. హౌసింగ్ గౌతం, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో , మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, భీమారం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో,ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, మాల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల అంచనా వ్యయంతో, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల నిధులు మొత్తంగా ఆరు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.11.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనాలను నిర్మించడం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, సౌకర్యవంతంగా అందించేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అధికారులు మరియు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నూతన భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. కార్యాలయాల నిర్మాణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో పరిపాలనా సౌకర్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు ఎల్.రమణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘనభట్ల దినేష్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, నరసింహ రావు, జీవాకర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగజ్యోతి, మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, రాయికల్ మున్సిపల్ చైర్మన్, ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వినతి**



**జగిత్యాల: ఆగస్టు 21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు హెల్త్ కార్డులు, రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలోని జగిత్యాల జిల్లా ఫెడరేషన్ నాయకులు కలిసి సమస్యలను వివరించారు. జగిత్యాల పట్టణంలోని జర్నలిస్టులకు దాదాపు 20 ఏళ్లుగా ప్రభుత్వం ఎలాంటి నివేశన స్థలాలు కేటాయించలేదని తెలిపారు.గతంలో ధరూర్ క్యాంపు, నరసింగాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేసి స్థలాలను సిద్ధం చేసినప్పటికీ ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం జగిత్యాలలో ప్రింట్, ఎలక్ట్రానిక్ తదితర మీడియా సంస్థల్లో సుమారు 200 మంది జర్నలిస్టులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే నివేశన స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. స్పందించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి జగిత్యాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు,ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎన్. జయపాల్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సీనియర్ పాత్రికేయులు టీ జే ఏ జిల్లా అధ్యక్షులు, జిల్లా అక్రిడేటేషన్ కమిటీ సభ్యులు ద్యావర సంజీవ రాజు, సహాయ కార్యదర్శి అనంతుల కాంతారావు, రాగం రమేశ్, మాణిక్యం గంగాధర్, శ్రీశైలం లు తదితరులు మంత్రికి వినతిపత్రం సమర్పించారు.



## ఇందిరమ్మ ఇళ్లకు మట్టి, ఇసుక సులభంగా అందేలా చర్యలు

**అక్రమ రవాణాపై కఠిన నిఘా: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

**హనుమకొండ, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మట్టి, ఇసుకను సులభతర విధానంలో అందుబాటులోకి తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా శాండ్ కమిటీ సమావేశంలో మట్టి, ఇసుక లభ్యత, అక్రమ రవాణా నియంత్రణపై సమీక్షించారు. మట్టి ధరను ఘన మీటరుకు రూ.150గా, మూడు ఘన మీటర్ల ట్రాక్టర్‌కు రూ.450గా నిర్ణయించారు. సులభతర విధానం కోసం సీజీజీ ఆధ్వర్యంలో వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల సిల్ట్‌ను రైతులు, ఇటుక బట్టీల అవసరాలకు నిబంధనల ప్రకారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మట్టి, ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, రవాణా, మైనింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మట్టి, ఇసుక లభ్యతను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.

## డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణతో కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచొచ్చు

**ఐఎన్ఎస్ విశ్వకర్మలో ఏఐ-ఆధారిత నావికా ఇంజనీరింగ్ పై గీతం ప్రొఫెసర్ ప్రసంగం**



**పటాన్ చెరు, ఆగస్టు 21, (తెలంగాణ వాణి)**
డిజిటల్ టెక్నాలజీ ల ఏకీకరణ ద్వారా తెలివైన సముద్ర వ్యవస్థలను ఎలా ఏర్పాటు చేయవచ్చో, కార్యాచరణ సామర్థ్యాన్ని ఎలా పెంచవచ్చో, వేగవంతమైన, మరింత సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి ఎలా తోడ్పడగలదో ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ వివరించారు. హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ప్రీతి, భారతీయ యుద్ధ నౌక ఐఎన్ఎస్ విశ్వకర్మలో 'ఏఐ-ఆధారిత నావికా ఇంజనీరింగ్: స్మార్ట్ షిప్పులు, ప్రిడిక్టివ్ మేనేజ్ మెంట్, అటానమస్ సిస్టమ్స్' అనే అంశంపై ఇటీవల విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. నావికా ఇంజనీరింగ్, సముద్ర కార్యకలాపాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), ప్రిడిక్టివ్ అనలిటిక్స్ పోషిస్తున్న పరివర్తనాత్మక పాత్రను ఈ ఉపన్యాసం విశ్లేషించింది. ఈ ప్రసంగంలో స్మార్ట్ షిప్పుల భావన ఒక ముఖ్యమైన అంశం. ఇందులో పరస్పరం అనుసంధానించిన సెన్సార్లు, తెలివైన కంప్యూటింగ్ వ్యవస్థలు, రియల్-టైమ్ డేటా అనలిటిక్స్ నిరంతర పర్యవేక్షణకు, తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడతాయని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రొఫెసర్ పర్వేకర్, ఏఐ-ఆధారిత ప్రిడిక్టివ్ మేనేజ్ మెంట్, మెయింటినెన్స్ గురించి కూడా చర్చించారు. డేటా అనలిటిక్స్ ద్వారా నమూనాలను ఎలా గుర్తించవచ్చో, సంభావ్య సిస్టమ్ వైఫల్యాలను ఎలా ముందుగానే ఊహించవచ్చో, ప్రొయాక్టివ్ మెయింటినెన్స్ ను ఎలా సాధ్యం చేయవచ్చో ఆమె వివరించారు. తద్వారా విశ్వసనీయతను, కార్యాచరణ సంసిద్ధతను మెరుగు పరచ వచ్చని తెలిపారు. నావిగేషన్, నిఘా, పర్యవేక్షణ, నిర్ణయ సహాయం, ఇతర సంక్లిష్ట సముద్ర కార్యకలాపాలలో అటానమస్ సిస్టమ్స్ యొక్క పెరుగుతున్న సామర్థ్యాన్ని ఈ సెషన్ మరింతగా పరిశీలించింది. సురక్షిత, తెలివైన, మరింత సమర్థవంతమైన నావికా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి, ఏఐని అధునాతన సెన్సింగ్, కమ్యూనికేషన్, అటానమస్ టెక్నాలజీల తో అనుసంధానించడం ఒక ముఖ్యమైన మార్గంగా స్పష్టీకరించింది. సముద్ర, రక్షణ వినియోగం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అవసరాలను తీర్చడంలో అంతర్-విభాగాల విధానాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, కృత్రిమ మేధస్సు, నావికా ఇంజనీరింగ్ కలయికను అన్వేషించడానికి ఈ ప్రసంగం ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది. తెలివైన, అటానమస్ సిస్టమ్స్ లో పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో విద్యా సంస్థలు, సాంకేతికత, రక్షణ సంస్థల మధ్య బలమైన సహకారం ప్రాముఖ్యతను ప్రొఫెసర్ పర్వేకర్ నొక్కి చెప్పారు. తదుపరి తరం స్మార్ట్, స్థితిస్థాపక, అటానమస్ సముద్ర వ్యవస్థలకు ఏఐ-ఆధారిత సాంకేతికతలు గణనీయంగా దోహదపడగలవనే సామర్థ్యాన్ని ఈ ఉపన్యాసంలో నిర్ధారించారు.



## రవాణా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా రవాణా వాహనాల పార్కింగ్ సమస్యకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గాంధీనగర్ ప్రధాన రహదారిపై డీసీఎం అసోసియేషన్ పార్కింగ్ స్థలాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుల సమస్యలను తెలుసుకున్నారు. పెరుగుతున్న వాహనాల రద్దీ నేపథ్యంలో పార్కింగ్ సమస్య పరిష్కారానికి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ గిరి ప్రసాద్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, డీసీఎం అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జైరాం తాండాకు బీటీ రోడ్డు నిర్మించాలని మంత్రి సీతక్కకు వినతి



**నిర్మల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మామడ మండలం జైరాం తాండాకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరిరావు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. తాండా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# చౌటుప్పల్ మండల తహశీల్దార్‌కి సన్మానం



**చౌటుప్పల్ ఆగస్టు 21(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్:మండలంలోని ప్రజలకు మంచి సేవలు అందించిన సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారినిగా అవార్డు అందుకున్న తహశీల్దార్ వీరబాయి ని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం చౌటుప్పల మండల ప్రధాన కార్యదర్శి మంకాల లింగస్వామి, పంతంగి ఉప సర్పంచ్ బోయ సదానందం, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల నాయకురాలు ప్రశాంతి,కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో శ్రీ సత్యసాయి నిత్య అన్నదాన పథకం 14వ వార్షికోత్సవం

### సేవా కార్యక్రమాలు అభినందనీయం: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకం 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గత 14 ఏళ్లుగా నిరుపేద రోగులు, వారి సహాయకులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. 'మానవ సేవే మాధవ సేవ' స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమితి సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులను అభినందించారు. అనంతరం కలెక్టర్ రోగుల సహాయకులకు స్వయంగా భోజనం వడ్డించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రిమ్స్ సిబ్బందికి వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా. జయసింగ్ రాథోడ్, సమితి ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## మావలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### -- బోరంచు శ్రీకాంత్‌రెడ్డి



**ఆదిలాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మావల మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యంరావు, ఎంపీవో నందిని, సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ స్వప్న అడేల్లు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**మంచిర్యాల, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శుక్రవారం హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం దొనబండ గ్రామంలో ఫ్రై డే-డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమల నిర్మూలన చర్యలను పరిశీలించారు. 30 ఏళ్లు పైబడిన వారిలో బీపీ, షుగర్ వంటి అసంక్రమణ వ్యాధులను ముందుగానే గుర్తించి పరీక్షలు నిర్వహించి, మందులు అందించాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా నివారణకు అవసరమైన కిట్లు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, పౌష్టికాహారాన్ని సమీక్షించారు. గ్రామాల్లో వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ సుధాకర్, పద్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథ యువతికి అండగా 'అంజనిపుత్ర' చేయూత



**రామకృష్ణాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అమరావాది గ్రామానికి చెందిన ప్రియభారతికి అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ అండగా నిలిచారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన ఆమె తల్లి జీలకర్ర బాణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. తండ్రి ఇప్పటికే లేకపోవడంతో తల్లి మరణంతో ప్రియభారతి ఒంటరిగా మిగిలింది. తల్లి దశదిన కర్మ నిర్వహించేందుకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామస్తుడు జిలకర సురేష్ ద్వారా శ్రీధర్ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన ఆయన గురువారం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని గ్రామస్తుల ద్వారా అందించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన గుర్రాల శ్రీధర్, జిలకర సురేష్‌లకు ప్రియభారతి, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జిలకర మహేష్, మనోహర్, రాము, కిరణ్, ప్రవీణ్, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**మందమర్రి, ఆగస్టు 22 (తెలంగాణ వాణి):**



జర్నలిస్టు పుల్ల రవితేజపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్--143 కో-కన్వీనర్ రేనుకుంట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భూ సమస్యపై బాధితులు నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని వార్తగా ప్రచురించినందుకే రవితేజపై దాడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. జర్నలిస్టుపై దాడి అంటే ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే గొంతుపై దాడేనని పేర్కొన్నారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యువత, మహిళలు నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

**-- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మారుతున్న కాలానికి అనుగుణంగా యువత, మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. భాగ్యనగర్‌లో జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్స్ మోడల్ సెంటర్ నమూనాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ పొందిన అభ్యర్థులు రూపొందించిన చేతివృత్తులు, కుట్టుపని, వివిధ నైపుణ్య ఉత్పత్తులను ఆయన అభినందించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. నైపుణ్య శిక్షణలు ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని, ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, జన్ శిక్షణ్ సంస్థాన్ ప్రతినిధులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## జీవో 97 రద్దు చేయాలని బీఆర్ఎస్‌వీ నిరసన



**వేములవాడ, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌వీ నాయకులు అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కళాశాలలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు బీఆర్ఎస్‌వీ నాయకులను అదుపులోకి తీసుకుని వేములవాడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టులను నిరసిస్తూ అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల బంద్‌కు పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అరెస్టైన వారిని పరామర్శించారు.

## చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**చౌటుప్పల్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ శుక్రవారం చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ డైరీ, సీసీటీఎన్ఎస్, రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరించి, సమస్యలను చట్టప్రకారం త్వరగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. సైబర్ మోసాలు, నూతన నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథ కుమార్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



**కమలాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: కమలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సతీష్, కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. అయితే అర్హులైన కొందరికి ఇళ్లు దక్కలేదని పలువురు ఆరోపించారు. అధికారులు మరోసారి సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిజమైన అర్హులను ఎంపిక చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అర్హులకే ఇళ్లు కేటాయించాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఓక్లాండ్,అట్లాంటా వేదికలపై విదేశాల్లో మార్మోగిన మిద్దె వారసుల ఒగ్గుకథ

- తెలంగాణ జానపద కళకు అంతర్జాతీయ గుర్తింపు
- మిద్దె వినీత్,పర్శ రాములకు అభినందనలు



**వేములవాడ,ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
అమెరికాలో ఒగ్గుకథ ప్రదర్శించి, తెలంగాణ జానపద కళామ్మతల్లికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ప్రముఖ కళాకారుడు స్వర్గీయ మిద్దె రాములు వారసులను బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు ఘనంగా సత్కరించారు. ?సిలికాన్ ఆంధ్రా ఆధ్వర్యంలో అమెరికాలోని ఓక్లాండ్ మరియు అట్లాంటా వేదికలపై మిద్దె రాములు మనుమడు మిద్దె వినీత్, కుమారుడు మిద్దె పర్శ రాములు ఒగ్గుకథను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ బాబు మాట్లాడుతూ వేములవాడ నేలకి చెందిన కళాకారులు వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న అమెరికా వేదికపై మన సంస్కృతిని చాటిచెప్పడం యావత్ తెలంగాణకే గర్వకారణమని కొనియాడారు. ?మిద్దె రాములు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని జానపద కళను విశ్వవ్యాప్తం చేస్తున్న ఈ కళాకారులను ప్రభుత్వం మరియు సమాజం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మైలారం శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బుర్ర శేఖర్ గౌడ్, వివేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**గణేష్ బార్ ఘటనలో ముగ్గురిపై పోలీసుల కొరడా**
కొత్తగూడెం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి): సూపర్‌బజార్ సమీపంలోని గణేష్ బార్‌లో మద్యం మత్తులో కత్తులతో బెదిరింపులకు పాల్పడిన ముగ్గురిపై కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసి బైండోవర్ చేశారు. ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## కోనరావుపేట ఎస్సైగా బి. రామ్మోహన్ బాధ్యతల స్వీకరణ

**కోనరావుపేట, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



కోనరావుపేట నూతన ఎస్సైగా బి. రామ్మోహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కోనరావుపేటకు వచ్చారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



## పదేపదే గంజాయి సరఫరా చేసే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

### అఖిల భారత మానవ హక్కుల సంఘం

**కొత్తగూడెం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి)**
జిల్లాలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకిరామ్, జిల్లా కార్యదర్శి పలకాల ధర్మారావు కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొలిసారి గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, బెయిల్‌పై బయటకు వచ్చి పదేపదే గంజాయి సరఫరాకు పాల్పడుతున్న వారిని గుర్తించి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, ఇప్పటికే బానిసైన వారికి వైద్య, పునరావాస సేవలు అందించాలని సూచించారు.

గంజాయి సరఫరాదారులపై గతంలో నమోదైన కేసులను పరిగణనలోకి తీసుకుని పునరావృత నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. కార్యక్రమంలో పాయం నాగమణి, గోనె రేణుక, విజయ, వాల్మీకి కృష్ణ, శ్రీనివాస్, చింత రాములు, వజ్జా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**మంచిర్యాల, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా సమావేశం డిమాండ్ చేసింది. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రెండో వేతన సవరణ సంఘం అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల డీఏ విడుదల, ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల చేసి, భాగస్వామ్య పింఛను పథకం సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## దేవస్థాన కమిటి ఎన్నిక



**ధర్మారం, (తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని బొట్లవనపర్తి గ్రామంలో శుక్రవారం యాదవ కులసంఘం ఆధ్వర్యంలో శ్రీ జెండా మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా దారవేణి రాజయ్య, వైస్ చైర్మన్ దార వేణి రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా దార వేణి భూమయ్య, కోశాధికారిగా దారవేణి మహేష్, మర్రి అంజయ్య, ప్రచార కార్యదర్శిగా ఆవుల అంజయ్య, ముఖ్య సలహాదారులు గా ధార వేణి ఓదెలు, ధారవేని సది, సంఘ లచ్చయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంఘ రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం రోడ్డు పనులపై బీఆర్ఎస్ పాదయాత్ర



**తిమ్మాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహా పాదయాత్ర నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రూ.72 కోట్లతో రోడ్డు పనులకు నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం హామీ ఇచ్చినా పనులు ప్రారంభించలేదని విమర్శించారు. రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే సీఎం కార్యాలయం వరకు పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మ దహనానికి బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలుకూరులో సబ్సిడీపై కంది , పెసర విత్తనాలు

**చిలుకూరు, ఆగస్టు 21 (తెలంగాణ వాణి):**
చిలుకూరు మండల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై కంది, పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. కంది 4 కిలోల బ్యాగ్‌పై రూ.120 చొప్పున సబ్సిడీ లభించడంతో రైతులు రూ.400 చెల్లించాలి. పెసర కిలోపై రూ.240 సబ్సిడీతో రైతుకు రూ.304 ధరకు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు పాస్‌బుక్, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది జాబితాలో ఉండాలి



**ఖమ్మం, ఆగస్టు 21 (తెలంగాణ వాణి)**
: సర్--2026 ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేసి, పారదర్శకంగా విచారణ చేపట్టాలని సూచించారు. ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి, అవసరమైన ఆధారాలను సేకరించాలని తెలిపారు. ఆగస్టు 27 నుంచి విచారణలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బీఎల్‌ఏలను భాగస్వాములను చేసి అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# పతకానికి అడుగు దూరంలో గాయత్రి-ట్రీసా

- జపాన్ జోడీపై వరుస గేముల్లో విజయం
- ప్రపంచ పోటీల్లో క్వార్టర్స్‌కు భారత జోడీ
- 21-16, 21-12తో అదిరిపోయే గెలుపు
- క్వార్టర్స్‌లో చైనా జోడీతో అమీతుమీ
- గెలిస్తే 15 ఏళ్ల తర్వాత చారిత్రక పతకం




**న్యూఢిల్లీ:** ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ జోడీ గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ సత్తా చాటింది. మహిళల డబుల్స్‌లో అద్భుత ఆటతీరుతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో జపాన్‌కు చెందిన రెన్ ఇవానగా-కీ నకనిషి జోడీని 21-16, 21-12 తేడాతో వరుస గేముల్లో చిత్తుచేసింది. దీంతో భారత జోడీ పతకానికి ఒక్క విజయం దూరంలో నిలిచింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 39వ స్థానంలో ఉన్న గాయత్రి-ట్రీసా మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించారు. ట్రీసా శక్తిమంతమైన జంప్ స్మాష్‌లతో జపాన్ జోడీపై ఒత్తిడి పెంచగా, గాయత్రి నెట్ వద్ద చురుగ్గా కదులుతూ పాయింట్లు సాధించారు. ఇద్దరి మధ్య అద్భుత సమన్వయం, కోర్టులో వేగవంతమైన కదలికలతో ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు.

### ఎల్లో కార్డు.. అయినా తగ్గని దూకుడు

మ్యాచ్ మధ్యలో లైన్ కాల్స్ విషయంలో అంపైర్‌తో భారత జోడీకి స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఓ సందర్భంలో షటిల్‌ను ఉద్దేశపూర్వకంగా కొట్టినందుకు ట్రీసాకు ఎల్లో కార్డు చూపించారు. అయినప్పటికీ ఏకాగ్రత కోల్పోకుండా కోచ్ పుల్లెల గోపీచంద్ సూచనలతో ఇద్దరూ తిరిగి ఆటపై దృష్టి పెట్టి విజయాన్ని ఖాయం చేసుకున్నారు.

### చైనాతో అసలు సిసలు పోరు

క్వార్టర్ ఫైనల్లో గాయత్రి-ట్రీసాకు అసలైన పరీక్ష ఎదురుకానుంది. ప్రపంచ నాలుగో ర్యాంకు చైనా జోడీ జియా యి ఫాన్-జాంగ్ షు షియాన్‌తో తలపడనున్నారు. ఇప్పటివరకు ఈ జోడీతో మూడుసార్లు తలపడిన భారత ద్వయం ఒక్కసారి కూడా విజయం సాధించలేదు. అయితే ప్రస్తుతం ఉన్న జోరును కొనసాగించి చైనా జోడీని ఓడిస్తే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు పతకం ఖాయం కానుంది. భారత మహిళల డబుల్స్‌లో చివరిసారిగా 2011లో జ్వాలా గుత్తా-అశ్విని పొన్నప్ప ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించారు. శుక్రవారం జరిగే క్వార్టర్ ఫైనల్లో గాయత్రి-ట్రీసా విజయం సాధిస్తే 15 ఏళ్ల తర్వాత ఆ ఘనతను అందుకోవడంతో పాటు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన రెండో భారత మహిళల డబుల్స్ జోడీగా చరిత్ర సృష్టించనున్నారు.




# సింధు ముందుకు.. సేన్ ఇంటికి

**న్యూఢిల్లీ:** ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ సంచలనం ఆయుష్ శెట్టి ప్రిక్వార్టర్స్ చేరగా.. టైటిల్ ఫేవరెట్ లక్ష్య సేన్ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో 9వ సీడ్ సింధు 21-16, 21-17తో కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌పై వరుస గేమ్స్‌లో విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో తను చైనా స్టార్, మూడో సీడ్ వాంగ్ జి యితో అమీతుమీ తేల్చుకోనుంది. తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఆడుతున్న యువ షట్లర్ ఉన్నతి హుడా 21-11, 9-21, 21-23తో 12వ సీడ్ మిచెల్ లీ (కెనడా) చేతిలో పోరాడి ఓడిపోయింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో లక్ష్యకు అమెరికా షట్లర్ గారెట్ టాన్ షాకిచ్చాడు. 67 నిమిషాల పాటు సాగిన పోరులో లక్ష్య 21-19, 19-21, 17-21తో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో గాయం కారణంగా ప్రత్యర్థులు వాకోవర్ ఇవ్వడంతో భారత స్టార్ జోడీ సాత్విక్- చిరాగ్ శెట్టి నేరుగా ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. మరోమ్యాచ్‌లో హరిహరన్-ఎంఆర్ అర్జున్ 17-21, 14-21తో కాంగ్ మిన్ హ్యుక్ - కీ డాంగ్ జూ (కొరియా) చేతిలో ఓడగా.. మిక్స్‌డ్ లో తనీషా క్రాస్టో- ధ్రువ్ కపిల 21-11, 21-11తో లియాంగ్ చోంగ్-వెంగ్ చీ (మకావు)పై నెగ్గి ప్రిక్వార్టర్స్ చేరింది.

# లంకకు ట్రిపుల్ షాక్..

## భారత్‌కు విజయం మరింత ఈజీ!

- రెండో టెస్టుకు ముగ్గురు కీలక ఆటగాళ్లు దూరం
- చండిమాల్, మెండిస్, నిస్సాంకకు గాయాలు
- తొలి టెస్టులో 165 పరుగులతో భారత్ ఘనవిజయం
- ఆగస్టు 23 నుంచి కొలంబోలో రెండో సమరం
- యువ ఆటగాళ్లకు ఇదే అవకాశమన్న కిర్‌స్టెన్




**కొలంబో:** తొలి టెస్టులో భారత్ చేతిలో భారీ ఓటమి ఎదుర్కొన్న శ్రీలంకకు రెండో టెస్టుకు ముందు వరుస షాక్‌లు తగిలాయి. కీలక ఆటగాళ్లు దినేష్ చండిమాల్, కుశాల్ మెండిస్, పాథుమ్ నిస్సాంక గాయాల కారణంగా రెండో టెస్టుకు దూరం కానున్నారు. ఇప్పటికే గాలెలో జరిగిన తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో ఓడిన లంకకు ముగ్గురు ప్రధాన ఆటగాళ్లు అందుబాటులో లేకపోవడం పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఆగస్టు 23 నుంచి కొలంబో వేదికగా రెండో టెస్టు జరగనుంది. కుశాల్ మెండిస్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో బాధపడుతున్నాడని శ్రీలంక ప్రధాన కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ వెల్లడించారు. గాయం తీవ్రత కారణంగా కొన్ని రోజుల పాటు అతడు జట్టుకు అందుబాటులో ఉండడని తెలిపారు. ఓపెనర్ పాథుమ్ నిస్సాంక కూడా తొడ కండరాల గాయంతో రెండో టెస్టుకు దూరమయ్యాడు.

### చండిమాల్‌కూ విశ్రాంతి

తొలి టెస్టులో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో దినేష్ చండిమాల్ గాయపడ్డాడు. తల, మెడ భాగంలో గాయం కావడంతో మైదానంలోనే అస్వస్థతకు గురైన అతడిని ఆస్పత్రికి తరలించారు. అతడి స్థానంలో పాసిందూ సూర్యబండార కంకషన్ ప్రత్యామ్నాయ ఆటగాడిగా బరిలోకి దిగాడు. వైద్యుల సూచనల మేరకు చండిమాల్‌ను రెండో టెస్టు నుంచి తప్పించినట్లు శ్రీలంక జట్టు వర్గాలు తెలిపాయి.

### యువ ఆటగాళ్లకు పరీక్ష

ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడం యువ క్రికెటర్లకు తమ సత్తా నిరూపించుకునే అవకాశమని కిర్‌స్టెన్ అభిప్రాయపడ్డారు. దేశవాళీ క్రికెట్‌లో మంచి ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు జాతీయ జట్టులో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. శ్రీలంకలో ప్రతిభకు కొదవలేదని, అయితే టెస్టు క్రికెట్‌లో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. గాలె టెస్టులో 99 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయినా మ్యాచ్‌ను ఐదో రోజు వరకు తీసుకెళ్లడం జట్టు పోరాట పటిమకు నిదర్శనమన్నారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టాప్ ఆర్డర్ విఫలం కావడమే ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. యువ బ్యాటర్ సోనల్ దినూష తొలి ఇన్నింగ్స్‌లో 100, రెండో ఇన్నింగ్స్‌లో 84 పరుగులతో ఆకట్టుకున్నాడని ప్రశంసించారు. తొలి టెస్టు విజయంతో ఇప్పటికే ఉత్సాహంగా ఉన్న భారత్‌కు.. శ్రీలంక కీలక ఆటగాళ్లు ముగ్గురు దూరం కావడం మరింత కలిసొచ్చే అంశం. దీంతో కొలంబో టెస్టులోనూ భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది.



# అగ్రస్థానంలోకి ప్రజ్ఞానంద

**సెయింట్ లూయిస్ :** సింక్‌ఫీల్డ్ కప్ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద టైటిల్‌కు చేరువయ్యాడు. బుధవారం జరిగిన ఎనిమిదోరౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమ్ వాచియర్ లాగ్రెవ్‌ను ఓడించిన ప్రజ్ఞా.. అమెరికా జీఎం వెస్లీ సోతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానానికి చేరుకున్నాడు. నల్లపావులతో ఆడిన ప్రజ్ఞా తెలివైన వ్యూహంతో 28 ఎత్తుల్లోనే ప్రత్యర్థి ఆట కట్టించాడు. ఈ విజయంతో 5 పాయింట్లు సాధించిన భారత గ్రాండ్ మాస్టర్ ఈ ఏడాది చివర్లో జరిగే ఫైనల్ బెర్తు ఖాయం చేసుకున్నాడు. ఆఖరి రౌండ్‌లో ప్రజ్ఞానంద తెల్ల పావులతో నెదర్లాండ్స్‌కు చెందిన అనీష్ గిరితో తలపడనున్నాడు.

# పాకిస్థాన్‌ను చిత్తు చేసిన భారత్

హాకీ వరల్డ్ కప్‌లో టాప్-8కి దూసుకెళ్లిన టీమిండియా



**అమ్స్‌టెల్వీన్:** నెదర్లాండ్స్‌లోని అమ్స్‌టెల్వీన్ వేదికగా జరుగుతున్న హాకీ వరల్డ్ కప్ 2026 పూల్-డీ మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఉత్కంఠభరితంగా సాగిన పోరులో భారత్ 5-3 తేడాతో ఘన విజయం సాధించి టోర్నీలో టాప్-8 స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇంగ్లండ్ చేతిలో ఎదురైన పరాజయం తర్వాత అద్భుతంగా పుంజుకున్న భారత జట్టు, ప్రపంచకప్‌లో తమ అవకాశాలను సజీవంగా ఉంచుకుంటూ ఈ కీలక విజయాన్ని అందుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు మ్యాచ్ ఆరంభం నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మ్యాచ్ 20వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలిచి జట్టుకు 3-0 ఆధిక్యాన్ని అందించాడు. వెంటనే 21వ నిమిషంలో పాకిస్థాన్ ఆటగాడు షాహిద్ హన్నన్ గోల్ చేయడంతో స్కోరు 3-1 అయింది. అయితే 23వ నిమిషంలో భారత ఆటగాడు అభిషేక్ మెరుపు గోల్‌తో స్పందించి స్కోరును 4-1కి తీసుకెళ్లాడు. తర్వాతి నిమిషంలోనే పాకిస్థాన్ తరఫున సుఫ్యాన్ ఖాన్ మరో గోల్ చేయడంతో తొలి అర్ధభాగం ముగిసే సమయానికి భారత్ 4-2 ఆధిక్యంలో నిలిచింది. మూడో క్వార్టర్‌లోనూ భారత్ తన దూకుడును కొనసాగించింది. లభించిన పెనాల్టీ అవకాశాన్ని హార్దిక్ సింగ్ సమర్థవంతంగా గోల్‌గా మలచడంతో భారత్ 5-2 ఆధిక్యంలోకి వెళ్లింది. చివరి క్వార్టర్ 45వ నిమిషంలో పాకిస్థాన్ ప్లేయర్ షాహిద్ హన్నన్ తన రెండో గోల్ సాధించి స్కోరును 5-3కి తీసుకొచ్చినా, చివరి నిమిషాల్లో భారత డిఫెన్స్ అత్యంత పటిష్టంగా వ్యవహరించింది. ప్రత్యర్థికి మరో అవకాశం ఇవ్వకుండా మ్యాచ్‌ను నియంత్రించి 5-3తో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (2 గోల్స్), అభిషేక్ (2 గోల్స్), హార్దిక్ సింగ్ (1 గోల్) రాణించడంతో భారత్ ప్రపంచకప్ తదుపరి దశకు సముచిత రీతిలో అడుగుపెట్టింది.




# సుహాస్ ప్రీతమ్‌కు స్వర్ణం

**హైదరాబాద్:** జూనియర్ నేషనల్ అక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్లు 4 పతకాలు సాధించారు. భువనేశ్వర్‌లో బుధవారం జరిగిన బాయ్స్ 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో చెందిన సుహాస్ ప్రీతమ్ స్వర్ణం నెగ్గాడు. ఫైనల్ రేసును 57.33 సెకండ్ల కెరీర్ బెస్ట్ టైమింగ్‌తో ముగించి అగ్రస్థానం సొంతం చేసుకున్నాడు. శ్రీనిత్య సాగి బాలికల 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లే విభాగంలో 5 నిమిషాల 19.15 సెకండ్లతో రజతం, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ రేసులో (1:08.37 ని) కాంస్యం గెలిచింది. అనికా దెబోరా బాలికల 50 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో (28.02 సె) మూడో స్థానంతో కాంస్యం ఖాతాలో వేసుకుంది.




# 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

# మరో మూవీతో మమితా బైజు సిద్ధం

'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.



# పూజా హెగ్డేకు అరుదైన గౌరవం

## న్యూయార్క్‌లో ప్రత్యేక సత్కారం

## అంతర్జాతీయ వేదికపై మెరిసిన నటి

తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయిక పూజా హెగ్డేకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. న్యూయార్క్‌లో జరిగిన ప్రత్యేక గాలా కార్యక్రమంలో ఆమెను సత్కరించారు. ఈ గౌరవంపై ఉప్పొంగిపోయిన పూజా హెగ్డే సామాజిక మాధ్యమాల వేదికగా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. న్యూయార్క్‌లో నిర్వహించిన గాలా కార్యక్రమానికి హాజరైన పూజా హెగ్డేకు అక్కడ ప్రత్యేక సత్కారం లభించింది. తనను గౌరవించిన న్యూయార్క్ నగర పబ్లిక్ అడ్వకేట్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై దక్కిన ఈ గుర్తింపు తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

### 'ఇది ఆరంభం మాత్రమే'

"ఈ గౌరవం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. నన్ను సత్కరించిన న్యూయార్క్ నగర పబ్లిక్ అడ్వకేట్‌కు, నిర్వాహకులకు కృతజ్ఞతలు. ఇంతటి ప్రేమను అందుకున్న తర్వాత మళ్లీ పని బాట పట్టేందుకు సిద్ధంగా ఉన్నాను. ఇది ఆరంభం మాత్రమే.. ముస్ముందు ఇంకా చాలా ఉంది" అంటూ పూజా హెగ్డే తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. దక్షిణాది చిత్రసీమలో పలువురు అగ్ర కథానాయకుల సరసన నటించి అగ్ర కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే ఇటీవల 'జన నాయకుడు' చిత్రంలో కథానాయికగా మెరిశారు. ప్రస్తుతం ఆమె 'కాంచన 4', 'శ్రీ శ్రీ' చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాలు ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్నాయి. అంతర్జాతీయ వేదికపై తాజాగా లభించిన సత్కారంతో పూజా మరోసారి వార్తల్లో నిలిచారు.



# మ్యూజికల్ డ్రామా జగమే సంగీతం

## అమెజాన్‌లో 4నుంచి వెబ్ సీరిస్




టాలీవుడ్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన మ్యూజికల్ డ్రామా సిరీస్ 'జగమే సంగీతం' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. కర్ణాటక సంగీత నేపథ్యంతో రూపొందిన ఈ ఒరిజినల్ సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ హిందీ సిరీస్ 'బందిష్ బాండిట్స్' స్ఫూర్తితో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌ను పల్నాటి సూర్య ప్రతాప్ సృష్టించి దర్శకత్వం వహించగా, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మధుబాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వంగాల సూర్య మనోజ్, శ్రావణి సముద్రాల, ఎ.ఆర్. ప్రభావ్ ఈ సిరీస్‌కు కథను అందించగా, విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కర్ణాటక సంగీత సంప్రదాయాలను సమకాలీన శ్రుతులతో మేళవిస్తూ ఆయన అందించిన స్వరాలు ఈ కథకు ప్రాణం పోశాయని చెప్పవచ్చు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. ఈ కథ విషయానికొస్తే.. కర్ణాటక సంగీత వారసత్వాన్ని కలిగిన కుటుంబం మరియు దాని మూలాల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. తన తాత గారి సంగీత వారసత్వాన్ని కొనసాగించాలనుకునే బాలు అనే యువకుడు.. కుటుంబ బంధాలు, రహస్యాలు, సాంప్రదాయ కట్టుబాట్ల మధ్య ఎలా నలిగిపోయాడనేదే ప్రధానాంశం. తన కుటుంబం నిర్మించిన ప్రతిష్ఠను కాపాడుకుంటూనే, తనకంటూ ప్రత్యేకమైన కళాత్మక స్వరాన్ని ఎలా కనుగొన్నాడనే భావోద్వేగ ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. సంగీతంలోని భావోద్వేగ శక్తిని చాటిచెప్పే హృద్యమైన కథే 'జగమే సంగీతం' అని, సంప్రదాయం, ఆశయం వంటి అంశాలను ఇది అద్భుతంగా అన్వేషిస్తుందని తెలిపారు. అలాగే నిర్మాత సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. సంగీతం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, ఆ కుటుంబంలోని ప్రేమ, సంఘర్షణలను తెలిపే భావోద్వేగ భాషగా ఎలా మారుతుందో ఈ సిరీస్ ద్వారా చూపిస్తున్నామని పేర్కొన్నారు. అసాధారణ నటీనటులతో తెరకెక్కిన ఈ సంగీత భరిత ప్రయాణాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# సమ్మక్క--సారలమ్మ వీరగాథపై పాన్ ఇండియా చిత్రం

**హైదరాబాద్ (తెలంగాణ వాణి) ఆగస్ట్ 21:**
తెలంగాణ ఆరాధ్య వనదేవతలు సమ్మక్క--సారలమ్మ వీరగాథ ఆధారంగా భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా చారిత్రక చిత్రాన్ని రూపొందించేందుకు ప్రముఖ నిర్మాణ సంస్థ మాస్ట్రో క్రియేషన్స్ సన్నాహాలు చేస్తోంది. నిజ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కనున్న ఈ చిత్రం ద్వారా భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, వీరత్వం, భావోద్వేగాలను అద్భుతమైన దృశ్యానుభూతిగా ఆవిష్కరించనున్నట్లు చిత్ర దర్శకుడు వెంకట్ తెలిపారు. చిత్ర నిర్మాణంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విజువల్ ఎఫెక్ట్స్, ప్రీ-విజువలైజేషన్, వర్చువల్ ప్రొడక్షన్, గ్రాఫిక్స్ తదితర కీలక విభాగాల కోసం బ్రిటన్, అమెరికా తదితర దేశాలకు చెందిన ప్రముఖ స్టూడియోలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. ప్రతిష్ఠాత్మక నటీనటులను ఎంపిక చేసే ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. రాబోయే సమ్మక్క--సారలమ్మ మహాజాతర సమయానికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో చిత్రబృందం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com